# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
## (రి.నెం.748/టి.డి)
## సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)
**COMPLAINT NO.07**

**దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: చింతకింది నరేష్,ఆసామి**
**రాజన్న సిరిసిల్ల .**

**విషయము:** సిరిసిల్ల చేనేత మరమగ్గాల (పవర్లూమ్) కి కేటాయించిన కుటీర పరిశ్రమల LT IV(A) విద్యుత్ కేటగిరి లో 10 హెచ్.పి లోడ్ కలిగిన వినియోగదారునికి ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదా 75% సబ్సిడీ కరెంట్ ఇవ్వడం గురించి.

**సమస్య – సలహా**

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | మా మనవి ఏమనగా, మేము సహకార విద్యుత్ సరఫరా సంఘం లి. సిరిసిల్ల (సెస్) వినియోగదారులం, మేము సిరిసిల్ల జిల్లాలో మరమగ్గలు కలిగిన అతి చిన్న కుటీర పరిశ్రమలో కూలికి పనిదేసి ఆసాములం (వస్త్రాలు తయారు చేసే వారు). సిరిసిల్ల జిల్లలో దాదాపుగా 1850 వస్త్ర ఉత్పత్తి దారులలో 80% మంది (ఆసాములు) 10 హెచ్.పి. లోడ్ కలిగి ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో 1999 సం. నుండి 2011 సం. వరకు 320 మంది చేనేత, కార్మికులు ఆకలి దావులతో చనిపోతే అప్పటి ప్రభుత్వం స్పందించి కుటీర పరిశ్రమల LT IV(A) కేటగిరి క్రింది 5 హెచ్.పి. లోడ్ కు 50% విద్యుత్ సబ్సిడి ఇచ్చారు. ఆ తర్వాత కాలక్రమేణ 2013-14 సంవత్సరములో<br>10 హెచ్.పి.ల వరకు విద్యుత్ సబ్సిడిని పెంచారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కాలక్రమేణ సగటు మనిషి యొక్క జీవన పరిణామాలు మారుతున్న మా బతుకులు మాత్రం మారడం లేదు. మరమగ్గాల పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ఉపాధి లేక ఎందగానో ఇబ్బంది పడుతున్నారు.<br>గత సంవత్సరం నవంబర్ నెలలో ఇ.ఆర్.సి. వారు మా చేనేత కుటీర పరిశ్రమకి 25 హెచ్పి వరకు 50% సబ్సిడి కరెంట్ ని పెంచినారు. ఇది వస్త్ర తయారీ రంగానికి శుభవార్త అయినప్పటికీ, కూలికి పనిచేసే చిన్న ఆసాములకి ఉపయోగం లేదు. వ్యాపారస్తులు కూలికి పనిచేసే ఆసాములకు(వస్త్రాలు తయారు చేసే వారికి) పని కలిపించరు. భవిష్యత్తులో మేము ఉపాధి కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నది. కావున తమరు దయతో<br>10 హెచ్ .పి లోడ్ గల మా చిన్న ఆసాములపై పెద్ద మనసు చేసుకొని ఉచిత కరెంటు ఇవ్వడం లేదా 75% వరకు సబ్సిడీతో కూడుకున్న కరెంటు ఇవ్వాలని కోరుతున్నాము, మరమగ్గాల వస్త్ర ఉత్పత్తి రంగంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా ఉచిత విద్యుత్ లేదా 75% సబ్సిడీ రాయితీ కల్పిందాలని మా చిన్న | G.O.MS.NO. 518, తేది:12.10.2001 ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ , గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ప్రకారం పవర్లూమ్ పరిశ్రమ వారు రాష్ట్ర వ్యాప్తంగా 50% టారిఫ్ సబ్సిడీ అమలు చెయ్యబడుతుంది .టారిఫ్ సబ్సిడీ పెంపు అనునది ప్రభుత్వ పరిది లోని అంశం ఒకవేళ ప్రభుత్వం సబ్సిడీ ని 50% నుండి 75% నాకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసినచో అట్టి ఆదేశాల ప్రకారం అమలు చెయ్యబడుతుంది |

| | | |
|---|---|---|
| | తరహా పరిశ్రమలకు మీ సహాయ సహకార అందించాలని వేడుకుంటున్నాము. | |

పరిపాలనా సంచాలకులు 7/3/24

సెస్ లి॥ సిరిసిల్ల